# TELUGU
## (Second Language)

***Maximum Marks : 80***

***Time Allowed : Three Hours***

1. *Answers to this Paper must be written on the paper provided separately.*
2. *You will **not** be allowed to write during the first **15** minutes.*
3. *This time is to be spent in reading the question paper.*
4. ***The time given at the head of this Paper is the time allowed for writing the answers.***

5. *This paper comprises two Sections; **Section A** and **Section B.***
6. *Attempt **all** the questions from **Section A**.*
7. *Attempt **four** questions from **Section B**, answering at least **one** question each from the **two** books you have studied and **any two** other questions from the same books that you have compulsorily chosen.*
8. *The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

***Instruction for the Supervising Examiner***

*Kindly read aloud the instructions given above to all the candidates present in the Examination Hall.*

**This Paper consists of 12 printed pages.**



Downloaded From www.icseboard.org

## SECTION—A (40 Marks)

*Attempt **all** questions from this section.*

**Question 1**

Write a short composition in **Telugu** of approximately **250** words on any **one** of the following topics :— [15]

ఈ క్రింది విషయములలో ఏదైనా ఒక దానిని గూర్చి సుమారు **250** పదములతో తెలుగులో ఒక సంక్షిప్త వ్యాసమును వ్రాయుము :—

(i) 'దేశానికి గ్రామాలే పట్టుగొమ్మలు.' పండుగ వచ్చినా, జాతర వచ్చినా, సెలవులు వచ్చినా సొంతూళ్ళకు వెళ్ళి సేదదీరటం, కాలక్షేపం చేయటం చూస్తూనే ఉంటాము. అలా వెళ్ళిన నీవు నీ సొంత గ్రామ అందచందాలు, ప్రకృతి సోయగాలను, మీ గ్రామంలో జరిగే సంతలోని సందడులను వర్ణిస్తూ ఒక వ్యాసమును వ్రాయుము.

(ii) మీ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవమును (The School Annual Day) గురించి, ఆ ఉత్సవము కొరకు చేసిన ఏర్పాట్లు, పెద్దల ప్రసంగాలు, ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతి ప్రధానం, నీవు పాల్గొన్న కార్యక్రమాలు మొదలైన విషయాలతో ఒక వ్యాసమును వ్రాయుము.

(iii) ఎటువంటి సంఘటన జరిగినా అది అతి తక్కువ సమయంలో ఎక్కువ మందికి సామాజిక మాధ్యమాల (Social Media) ద్వారా చేరిపోతోంది. ఈ సామాజిక మాధ్యమాలు ప్రజా జీవనంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతున్నాయో, వాటి వలన కలుగు లాభ-నష్టములు ఏమిటో వివరిస్తూ ఒక వ్యాసము వ్రాయుము.

(iv) "నెమ్మదిగా, నిలకడగా పనిచేసినవాడు పందెంలో గెలుపొందుతాడు." (Slow and Steady wins the race) ఈ సామెత ఆధారంగా ఒక సంఘటనను గానీ, ఒక కథను గానీ వ్రాయుము.

Downloaded From www.icseboard.org

(v) ఈ క్రింది చిత్రమును బాగా పరిశీలింపుము. ఆ చిత్రములోని అంశమును గూర్చి నీకు తోచిన కథను గానీ, వ్యాసమును గానీ నీ సొంత మాటలలో వ్రాయుము.



**Question 2**

Write a letter in **Telugu** in approximately **120** words on any **one** of the topics given below :— [7]

ఈ క్రింది విషయములలో ఏదైనా ఒక దానిని గూర్చి సుమారు **120** పదములతో **తెలుగులో** ఒక లేఖను వ్రాయుము :—

(i) నీ మిత్రుని పుట్టినరోజుకు కానుకగా ఒక విలువైన చేతి గడియారమును (Smart Watch) నీవు కొనుగోలు చేసితివి. కాని కొన్ని రోజులకే అది సక్రమంగా పనిచేయడం లేదు. దీనిపై ఫిర్యాదు చేస్తూ దాని స్థానంలో కొత్త చేతి గడియారంను ఇప్పించవలసినదిగా షాపు యజమానికి ఒక లేఖను వ్రాయుము.

(ii) వచ్చే నెలలో జరుగబోవు మీ అక్క వివాహమునకు నీ స్నేహితుని ఆహ్వానిస్తూ, ఆ వివాహములో తనతో కలిసి ఏ విధముగా గడపదలచితివో వివరిస్తూ నీ స్నేహితునికి ఒక లేఖను వ్రాయుము.

Downloaded From www.icseboard.org

**Question 3**

Read the passage given below and answer in **Telugu** the questions that follow, using your own words as far as possible :—

ఈ క్రింది విషయమును చదివి బాగుగా అర్థం చేసుకొని సాధ్యమైనంతవరకు నీ సొంత మాటలలోనే క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములు వ్రాయుము :—

''దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్'' అని గురజాడ మహాకవి ప్రబోధించారు. దేశ ప్రజలు అన్ని రంగాలలో ప్రగతిని సాధించడాన్ని దేశాభివృద్ధి అంటారు. విద్యార్థులంటే విద్యను అర్థించేవారు. అనగా జ్ఞానాన్ని అర్థించేవారు. దేశాభివృద్ధిలో భావి పౌరులైన విద్యార్థుల పాత్ర అతికీలకమైంది. విద్యార్థి దశ సుమారు ఐదేళ్ళ నుండి పాతికేళ్ళ వరకు ఉంటుంది. ఈ దశలో విద్యార్థులు విద్యతో పాటు వినయవిధేయతలు, క్రమశిక్షణ, శీలము, ఆత్మవిశ్వాసము. స్వయం పోషకత్వం అలవరచుకొంటారు. ఈ విద్యార్థులే రేపటి పౌరులు. వీరు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామిక వేత్తలు, రాజకీయ నాయకులుగా వివిధ రంగాలలో ప్రవేశించి, దేశాన్ని సరియైన దారిలో నడిపించవలసినవారు. అటువంటి విద్యార్థులు దేశానికి వెన్నెముకలాంటివారు.

స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులు కీలకమైన పాత్ర వహించారు. గాంధీజీ పిలుపునందుకొని, చదువులకు స్వస్తి చెప్పి, నాయకులకు అండగా నిలిచి, సర్వస్వాన్ని త్యాగం చేసిన గొప్పవారు విద్యార్థులు. యువశక్తి అపారం. దానిని సరియైన దారిలో మళ్ళించి సద్వినియోగం చేసినట్లయితే దేశాభివృద్ధి జరుగుతుంది. లేనిచో యువత పెడమార్గం త్రొక్కి, అరాచకం సృష్టించి, దేశాన్ని అల్లకల్లోలం చేస్తుంది. ఈ విషయాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం మానవ వనరుల శాఖ నేర్పాటు చేసి యువశక్తి నిర్వీర్యం కాకుండా, దేశ ప్రయోజనాలకు ఉపయోగపడేటట్లు కృషి చేస్తున్నది.

మన దేశం బహుభాషలకు, భిన్న మతాలకు, వివిధ నాగరికతా సంస్కృతులకు నిలయం. శాంతికాముక దేశం మనదైన ఈ భారతదేశం. ఇటువంటి కర్మభూమిలో, ఈ పవిత్ర గడ్డ మీద పుట్టిన ప్రతి వ్యక్తి దేశ సంక్షేమానికై పాటుబడటం కనీస కర్తవ్యం. 'ఈ దేశం నాకేమిచ్చింది' అని కాకుండా మనం 'ఈ దేశానికి ఏం చేశాం' అని ప్రతి ఒక్కరు ఆలోచించాలి. ప్రతి విద్యార్థి సుశిక్షితుడైన సైనికుడు కావాలి. ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్. మొదలైన వాటిలో చేరి సంఘసేవ, దేశ సేవ చేయుటకు ప్రయత్నించాలి.

Downloaded From www.icseboard.org

ఈనాడు దేశం సమస్యల వలయంలో చిక్కుకొని ఉన్నది. జనాభా సమస్య, ఆహార సమస్య, నిరుద్యోగ సమస్య, కుల, మత, భాషా సమస్యలు మన దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. దీనికి తోడు దేశంలో అతివృష్టి, అనావృష్టి, వస్తువుల కొరత, అధిక ధరలు, అవినీతి మొదలైన సమస్యలు ఉన్నాయి. దేశంలో ఏదో ఒక ఉద్యమం, అలజడి జరగని ప్రాంతమంటూ లేదు. ఇట్టి విషయ పరిస్థితిలో యువత నడుంబిగించి, తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలి. సమస్యల పరిష్కారానికై ప్రభుత్వంతో సహకరించాలి. అంతేకానీ తాము కూడా ప్రభుత్వానికి ఒక సమస్య కారాదు. విద్యార్థులు సుగుణాలు అలవరచుకొని, క్రమశిక్షణాయుతులై దేశ ప్రయోజనాలకు కృషి చేస్తే భారతదేశం సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదు.

ప్రశ్నలు :—

(i) విద్యార్థులు విద్యతో పాటు ఏఏ గుణాలను అలవరచుకోవాలి? [2]

(ii) విద్యార్థులు దేశానికి వెన్నెముకలాంటి వారని ఏ విధంగా చెప్పవచ్చును? [2]

(iii) ఈ పవిత్ర గడ్డ మీద పుట్టిన ప్రతీ ఒక్కరు ఏమని ఆలోచించాలి? [2]

(iv) ప్రస్తుతం దేశాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలు ఏమిటి? [2]

(v) భారతదేశం ఎప్పుడు సర్వతోముఖాభివృద్ధిని సాధించగలదు? [2]

**Question 4**

Answer the following questions according to the instructions given :—

(i) క్రింది గీత గీసిన పదాలకు సరియైన పర్యాయ పదాలు గుర్తించి వ్రాయండి:— [8]

(1) జంతువులు అరణ్యంలో నివసిస్తాయి.

(a) అడవి, ఎడారి

(b) ధరణి, గగనం

(c) జనం, వనం

(d) విపినం, వనం

(2) సైనికులు యుద్ధం చేస్తున్నారు.

(a) సమరం, అమరం

(b) కోపం, క్రోధము

(c) రణం, కదనం

(d) సాగరం, సంద్రం



Downloaded From www.icseboard.org

(ii) క్రింది గీత గీసిన పదాలకు సరియైన వ్యతిరేక పదాలు గుర్తించి వ్రాయండి:—

(1) అందరు కలిసిమెలసి ఐకమత్యంగా ఉండాలి.

(a) విడివిడిగా

(b) అనేకంగా

(c) అనైకమత్యం

(d) ఆనందం

(2) మూగజీవుల పట్ల దయ కలిగి ఉండాలి.

(a) నిర్దయ

(b) అదయ

(c) జాలి

(d) అసూయ

(iii) క్రింది గీత గీసిన పదాలకు సరియైన విడదీసిన పదాలను గుర్తించి వ్రాయండి:—

(1) దేశం కోసం చాలా మంది ఆమరణాంతం నిరాహార దీక్ష చేసారు.

(a) ఆమరణ + అంతం

(b) ఆమరణ + ఆంతం

(c) ఆమరణా + ఆంతం

(d) ఆమరణ + యంతం

(2) మహేంద్రా! ఎంతటి మాట సెలవిచ్చారు?

(a) మహా + ఇంద్ర

(b) మహు + ఇంద్ర

(c) మహా + ఈంద్ర

(d) మహాను + ఈంద్ర

(iv) క్రింది గీత గీసిన పదమునందలి అక్షర దోషాన్ని కనిపెట్టి, క్రింది వాటిలో సరియైన సమాధానాన్ని గుర్తించి వ్రాయండి:—

(1) ఆనాడు పారసీక రాయబారులు కూడా వచ్చారు.

(a) పారశీక రాయబారులు

(b) పారషీక రాయబారులు

(c) పారశిక రాయబారులు

(d) పారసిక రాయబారులు

(2) ఆనాటి సంఘటనలను కవులు యధాతధంగా రచించారు.

(a) యథాతథంగా

(b) యథాతదంగా

(c) యధాతథంగా

(d) యథాతథంగా

Downloaded From www.icseboard.org

## SECTION—B (40 Marks)

*Questions from only **two** of the following textbooks are to be answered.*

*Attempt **four** questions from this section.*

*You must answer at least **one** question from each of the **two** books you have studied and **any two** other questions from the same books that you have chosen.*

### పద్య కదంబము (పద్య భాగము)

### PADYA KADAMBAM (POETRY)

**Question 5**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది పద్యమును చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములు వ్రాయుము :—

జీవకోట్లను భోషింప నీవెకాని,
వేఱె యొకదాత లేడయ్య వెదకిచూడ! భూ
షణవికాస! శ్రీధర్మపురి నివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర!

శతక మంజరి - కాకుత్థ్సం శేషప్ప కవి
Sathaka Manjari – Kakutsam Seshappa Kavi

(i) సమస్త జీవకోటికి భగవంతుడే ఆధారమని కవి ఎలా చెబుతున్నాడు? [3]

(ii) కవి ఏఏ వస్తువులను అమ్మి తనకు ఆహారమును పెట్టమని భగవంతునితో అంటున్నాడు? [3]

(iii) శేషప్ప కవి ఏ ప్రాంతానికి చెందినవాడు? తన జీవితాన్ని ఎవరికి అంకితం చేశాడు? [2]

(iv) ఈ క్రింది పదములకు అర్థములు వ్రాయుము. [2]

(a) ఫణి

(b) పచ్చిపూరి

**Question 6**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది పద్యమును చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

'మురసంహరుడు కుచేలుని
కరము గరంబున దెమల్చి కడకన్ మన మా
గురుగృహమున వర్తించిన,
చరితము లని కొన్ని నుడిచి చతురత మఱియున్.'

స్నేహ ధర్మము - బమ్మెర పోతన
Sncha Dharmamu – Bammera Pothana

Downloaded From www.icseboard.org

(i) శ్రీకృష్ణుని బాల్య స్నేహితుడు ఎవరు? అతడు ద్వారకకు వెళ్ళడానికి కారణమేమి? [3]

(ii) శ్రీకృష్ణుడు తన స్నేహితునకు చేసిన మర్యాదలను చూసి అంతఃపుర కాంతలు ఏమనుకున్నారు? [3]

(iii) పోతన ఏ కాలమునకు చెందినవాడు? అతని రచనలు ఏవి? [2]

(iv) క్రింది పదములకు అర్థములు వ్రాయుము. [2]

(a) భాగ్యము

(b) కనకము

**Question 7**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది పద్యమును చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

ఆ నిష్ఠానిధి గేహ సీమ నడురేయాలించిన న్మ్రోయునెం
తే నాగేంద్ర శయాను పుణ్య కథలుం దివ్య ప్రబంధాను సం
ధానధ్యానము "నాస్తి శాక బహుతా నా స్త్యుష్ణతా నాస్త్యపూ
పో నాస్త్యోదన సౌష్ఠవం చ కృపయా భోక్తవ్య'' మన్పల్కులున్.

అతధి సేవనము - శ్రీకృష్ణదేవరాయులు

Atithi Sevanamu – Srikrishnadevarayulu

(i) అర్ధరాత్రి సమయంలో కూడా ఆలకిస్తే విష్ణుచిత్తుని ఇంటి నుంచి ఏయే శబ్దాలు, మాటలు వినిపిస్తుంటాయి? [3]

(ii) శీతాకాలంలో విష్ణుచిత్తుడు అతిథులకు ఎటువంటి ఆహారాన్ని పెట్టేవాడు? [3]

(iii) తెలుగుజాతి చరిత్రలో రాయల పాలనాకాలాన్ని ఏమని పిలిచేవారు? చరిత్రకారులు రాయలవారిని ఏమని కీర్తించేవారు? [2]

(iv) ఈ క్రింది పదములకు అర్థములు వ్రాయుము. [2]

(a) గగనము

(b) నారికేళము



Downloaded From www.icseboard.org

## గద్య కదంబము (గద్య భాగము)

## GADYA KADAMBAM (PROSE)

### Question 8

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

"ఈ పదమును కొంచెము ఆక్షేపార్థములో కూడా లోకులు వాడుచున్నారు. గ్రామములలో కూడా ఈనాడు నాగరికత బలిసినది. వానికి నాగరికత ముదిరినది - ఇటువంటి వాక్యములు వినబడుచుండును."

సంస్కృతి - ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం; ఖండవల్లి బాలేందు శేఖరం

Samskruti – Acharya Khandavali Lakshmi Ranjanam; Khandavali Balendu Sekharam

(i) పల్లెటూరి వారి సంస్కృతి ఎలా ఉంటుంది? [3]

(ii) చరిత్ర పఠనం యొక్క ప్రయోజనాలు ఏమిటి? [3]

(iii) సంఘసంస్కారి అని ఎవరిని అంటారు? [2]

(iv) మానవుడు ఏఏ శక్తులతో తన జీవయాత్రను సాగించుచున్నాడు? [2]

### Question 9

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

"అంతలో కవిరాజరాజు శ్రీకృష్ణదేవరాయలు ముందు నిలబడి, పల్లకీ తన చేతితో ఎత్తుతాడు."

అప్పుడు పుట్టి ఉంటే - దేవులపల్లి

Appudu Putti Vunte – Devulapalli

(i) "అప్పుడు పుట్టి ఉంటే..." కథానిక సందర్భం ఏమిటి? [3]

(ii) విజయనగరమునకు ఎవరెవరు, ఎక్కడెక్కడి నుంచి వచ్చారు? [3]

(iii) ఊరేగింపులో ఎవరి వెనుక వేదమంత్రాలు పఠించే వైదిక బృందం ఉంది? ఆ వెంటనే ఎవరెవరు ఉన్నారు? [2]

(iv) రాయలవారు పల్లకీ మోయడం ఎవరెవరికి ఆనందం కలిగించింది? [2]

Downloaded From www.icseboard.org

## Question 10

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

''నిస్పృహ మానవుల పాలిట పెను పిశాచమని, హనుమంతుడు అంగదునికెంతో నచ్చ చెప్పాడు. కాని, చెప్పిన కొలదీ, అంగదుని పట్టుదల మరీ పెరిగింది.''

సీతాన్వేషణ - పడాల రామారావు

Sithanveshana – Padala Ramarao

(i) హనుమంతుడు ఏమని వాపోయాడు? [3]

(ii) సంపాతి వానరులను ఏమని కోరాడు? [3]

(iii) పడాల రామారావుగారు ఏయే ప్రక్రియలలో రచనలు చేశారు? [2]

(iv) సంపాతి, జటాయువు ఎవరు? వారు ఏ పోటీ పెట్టుకున్నారు? [2]

గణపతి - చిలకమర్తి లక్ష్మీ నరసింహం (నవల)

**GANAPATHI – CHILAKAMARTHI LAKSHMI NARASIMHAM (NOVEL)**

## Question 11

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

''వంశక్రమానుగతమైన విద్యయగుట చేతను, విశేషించి బుద్ధి మిక్కిలి గొప్పదగుట చేతను పాపయ్య కొన్ని కొన్ని కొత్త పనులు కనిపెట్టి పూర్వులందరి కంటే గొప్పవాడనిపించుకొనెను.''

(i) బ్రాహ్మణులకు గల ఆరు కర్మలు ఏవి? [3]

(ii) మహాకవి తిక్కన సోమయాజికి ఎవరెవరు కలలో కనిపించారు? ఏయే రచనలకు ప్రేరణ కలిగించారు? [3]

(iii) పప్పుభొట్లవారి పూర్వీకుల వృత్తి ఏమిటి? వారు దేనిని నమ్ముకుని, ఎలా జీవించారు? [2]

(iv) చిలకమర్తి లక్ష్మీ నరసింహంగారు గణపతి నవల రాయుటకు గల కారణములు ఏవి? [2]



Downloaded From www.icseboard.org

**Question 12**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

"గణపతి యొక్క చరిత్రను సంపూర్ణముగ లభింపనందుకు మనము కడుంగడు విచారింపవలయు. ఆ విచారణములోనే గ్రుడ్డిలో మెల్లయనునట్లు కొంత చరిత్రము మన కసంపూర్తిగానైన లభించినందుకు సంతోషించవలయును."

(i) శ్రద్ధ భోజనములకు గణపతి వెళ్ళుటకు కారణమేమి? [3]

(ii) తన చరిత్రము విని, వ్రాయక పోయిన పక్షమున ఏమి జరుగునని గణపతి రచయితను హెచ్చరించెను? [3]

(iii) గణపతి నవలలోని కథానాయకుని ఇంటి పేరు పప్పుభోట్లవారని ఎట్లు వచ్చెను? [2]

(iv) మందపల్లి వాసులకు పప్పుభోట్ల వారంటే ఎందులకు భయము? [2]

**Question 13**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

"గోదావరి సప్త శాఖలలో నొకటి యగు కౌశిక అను పాయ ఏనుగుల మహాలునకు మందపల్లికి నడుమ ప్రవహించు చుండెను."

(i) ఏనుగుల మహాలు ఎక్కడ ఉంది? దాని వైభవము ఎందుకు క్షీణించినది? [3]

(ii) గంగాధరునకు ఉపనయనము ఎవరు చేసిరి? [3]

(iii) ఎందువలన గంగాధరుడు ఒక చిన్న ఇల్లును ఏర్పరచుకొనెను. [2]

(iv) అప్పన్న తన కూతురుకు జీవనోపాధి ఎట్లు చూపించెను? [2]

## విష్ణు శర్మ ఇంగ్లీషు చదువు - సి.ఎస్. రావు (నాటకము)

## VISHNU SHARMA ENGLISH CHADUVU - C.S. RAO (DRAMA)

**Question 14**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

బృహస్పతి : చిన్నయసూరి ఉన్నాడు మహేంద్రా! వీరేశలింగం పంతులు ఇక్కడున్నట్లు లేదు.

ఇంద్రుడు : ఎవరక్కడ! చిన్నయసూరిని వెంటనే పిలిపించండి.



Downloaded From www.icseboard.org

(i) సభకు వచ్చిన చిన్నయసూరి ఎలా ఉన్నాడు? [3]

(ii) డేనియల్ తానే డేనియల్ అని నిరూపించుకోవడానికి ఏమేమి ఉన్నాయని చెప్పాడు? [3]

(iii) ఇంద్రుడు తన దివ్యదృష్టితో భూలోకంలో ఎవరిని చూశాడు? విష్ణుశర్మతో ఏమన్నాడు? [2]

(iv) యువకులు చేసిన అభియోగం ఏమిటి? [2]

**Question 15**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

"విష్ణుశర్మకి అన్నం పెట్టేవాడవు నాకు పెట్టలేవా? నాకన్నం పెట్టేందుకు ఏడుస్తావెందుకురా. అతి తెలివి ప్రదర్శించకు."

(i) తిక్కన, విష్ణుశర్మల గోత్రనామమేమిటి? వారిరువురు ఏయే గ్రంథాలను రచించారు? [3]

(ii) "నా కొంప అప్పుడు కోటప్ప తిరునాళ్ళే" ఈ మాటలు ఎవరు ఏ సందర్భములో పలికారు? [3]

(iii) ఆంగ్లంలో రాసిన రామాయణానికి స్వర్గంలో మంచి పేరు వచ్చిందని తెలిసి ఎవరెవరు గప్‌చుప్‌గా కూర్చున్నారు? [2]

(iv) కార్డంటే ఏమిటి? కవరంటే ఏమిటి? [2]

**Question 16**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

"మానవులన్నా, దానవులన్నా మహేంద్రునికి ఎప్పుడూ శ్రద్ధే తిక్కన సోమయాజీ..."

(i) తిక్కన సోమయాజీ ఇంద్రునితో ఏమన్నారు? [3]

(ii) విశ్వనాథవారు "నీవు" అనే అర్థమిచ్చే మాటను గురించి చెపుతుంటే విష్ణుశర్మ ఏమన్నారు? [3]

(iii) విశ్వనాథవారు చెప్పిన ఏకాక్షరములు ఏమిటి? వాటి అర్థములేమిటి? [2]

(iv) తాను కాలేజీకి వెళ్ళిన తరువాత తిక్కన, విష్ణుశర్మ ఏమిచేస్తున్నారు? అని అడిగిన ప్రశ్నకి విశ్వనాథవారి భార్య ఏమని సమాధానమిచ్చింది? [2]



Downloaded From www.icseboard.org